క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరుపై హర్షం



మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న రాజేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెల గూడలోని శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.కోటి నిధులు మంజూరు చేసిన సందర్భంగా గురువారం స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేంద ర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసినవారిలో ఆలయ ఫౌండర్, చైర్మన్ రాజా సంజ య్‌గోపాల్, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన అర్చకులు రాఘవాచారి ఉన్నారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



తీగల కృష్ణారెడ్డిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మీర్‌పేట: పట్టణంలోని శివసాయినగర్ కాల నీలో వెలసిన లక్ష్మీగణపతి ఆలయ 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉదయం స్వామివారికి పల్లకీ సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తీగల సుభాష్ రెడ్డి, సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణా రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

జేపీఎస్‌లకు మద్దతు తెలిపిన ఎంపీపీ రఘుమారెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ రఘుమారెడ్డి

మహేశ్వరం: మహేశ్వరం ఎంపీడీఓ కార్యా లయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు చేపట్టిన సమ్మె గురువారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఎంపీపీ కోరు పోలు రఘుమారెడ్డి మద్దతు ప్రకటించారు. జేపీఎస్‌ల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు, ఆమన్‌గల్, కడ్తాల్, తలకొండపల్లి మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీలో పరి ధిలోని చంద్రాయణపల్లి తండాలో గురువారం నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమంలో 171 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు పరిక్షిత్‌నరేందర్, మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్, కౌన్సిలర్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బురద తొలగింపునకు చర్యలు: కార్పొరేటర్

మన్సూరాబాద్: వరదతో కాలనీలో పేరుకపో యిన బురదను వెంటనే తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామని జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరే టర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూ రాబాద్ డివిజన్ సరస్వతినగర్ కాలనీలో వరద నీటి బురదతో రాకపోకలకు ఇబ్బందిగా మారి, దుర్వాసన వస్తోందని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో ఆయన గురువారం కాల నీలో పర్యటించారు. కార్యక్రమంలో కాలనీవా సులు పాండుగౌడ్, రావుల రమేష్, వేమన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, నర్రి వెంకన్న, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధన అవసరం

హస్తినాపురం: సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేం దుకు ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేయాల్సిన అవసరం ఉందని యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ అన్నారు. హస్తినాపురం లోని మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్‌లో ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న శ్రీషిర్డీ సాయి అష్టాంగ యోగా శిక్షణ తరగతుల బ్రోచర్‌ను గురువారం ఆయన కదారి చంద్రశే ఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 14 నుంచి ప్రతిరోజూ ఉదయం 5 నుంచి 7 గం టల వరకు, సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణలో 14 నుంచి 80 సంవత్సరాల వయసు వారు పాల్గొనవచ్చ న్నారు. వెంకట్‌రెడ్డి, సరిత, ప్రభాకర్‌రెడ్డి, రాజ శేఖర్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.



సేద తీరేందుకు ఏర్పాటు చేసిన షెడ్డు



పిల్లలు ఆడుకునేందుకు అనువుగా..

ఆహ్లాదం.. ఆనందం

కాంక్రీట్ జంగిల్‌తో విసిగిపోయిన జనానికి సంజీవని వనం ఆహ్లాదాన్ని పంచుతోంది. నగరం నడిబొడ్డున విస్తరించిన ఉన్న ఈ అడవిని పచ్చని వనంగా తీర్చిదిద్ది, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, వాతావరణాన్ని, చల్లని నీడను అందిస్తోంది.. అదే గుర్రంగూడ ఫారెస్ట్ సంజీవని వనం.

- టూరిజం స్పాట్‌గా సంజీవని వనం
- నగరానికి కూతవేటు దూరంలో అడవిని తలపించేలా పార్కు
- 20 ఎకరాల విస్తీర్ణంలో..
- సెలవు దినాల్లో సందడి



సంజీవని పార్కు

బడంగ్‌పేట్: బాలాపూర్ మండలం ఔటర్ రింగ్ రోడ్ హైవేపై ఉన్న గుర్రంగూడ ఫారెస్ట్‌ను ఆహ్లా దాన్ని పంచే సంజీవని వనంగా తీర్చిదిద్దారు. 20 ఎకరాల్లో విస్తరించిన ఈ అడవిని చక్కని టూరిజం స్పాట్‌గా మార్చారు. సుమారు 4కిలో మీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. గుర్రంగూడ, బీఎన్‌రెడ్డి, వనస్థలిపురం, యాంజాల్, హస్తి నాపురం తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రతిరోజూ వాకింగ్ చేసేందుకు వస్తుంటారు. కాం క్రీట్ జంగిల్‌తో విసిగిపోయిన ఆయా ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి కిట్టి పార్టీలు, కార్తీక వన భో జనాలు చేసి సంతోషంగా గడుపుతుంటారు. సెలవు దినాల్లో కుటుంబ సభ్యులు పిల్లలతో వచ్చి ఇక్కడ సేద తీరుతుంటారు. ఇక్కడ నీడనిచ్చే పెద్ద పెద్ద చెట్లు, చిన్న కోనేరు, ఎటు చూసినా పచ్చని గార్డెనిం గ్, రకరకాల పూల మొక్కలు, ఔషధ మొక్కలు, చల్లని మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేశారు. సెలవులు వచ్చాయంటే సంజీవని వనం జనంతో కిక్కిరిసిపోతుంది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఇక్కడికి ఫీల్డ్ ట్రిప్ కోసం తీసుకొస్తుం టారు. ప్రవేశ రుసుం పెద్దలకు రూ. 20, పిల్లలకు రూ.10 వసూలు చేస్తారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారు. సమావేశాలు, చిన్న పాటి వేడుకలు నిర్వహించుకోవడానికి ఓపెన్ షెడ్డును ఏర్పాటు చేశారు. ఒక్క సారి సంజీవని వనంలో అడుగు పెడితే సాయంకాలం దాకా ఇక్కడి నుంచి వెళ్లడానికి ఎవరూ ఇష్టపడరు. పార్కు క్లీన్ అండ్ గ్రీన్ ఉండడానికి చెత్త డబ్బాలు ఏర్పాటు చేశారు. ఇంకెం దుకు ఆలస్యం పిల్లలతో కలిసి సంజీవని వనానికి వచ్చేయండి. ప్రకృతితో చక్కగా ఎంజాయ్ చేయండి.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. మాడ్గులకు చెందిన కార్తీక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు కార్తీక్‌ను గురువారం ఆస్పత్రిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. అనంతరం కార్తీక్ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన రూ.8 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంగా మారిందని చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని ఆయన చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. అంతకుముందు ఎమ్మెల్యే నివాసంలో మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన అంజయ్యకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల సర్పంచ్ జంగ య్యగౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, పల్గుతండా సర్పంచ్ వస్రంనాయక్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.60 వేల చెక్కు అందజేత..

యాచారం: సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల్లో ఆర్థిక భరోసా కలిగిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామా నికి చెందిన దండుగుల ఐలయ్యకు గురువారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజే శారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాషా, జెడ్పీటీసీ సభ్యు రాలు జంగమ్మ, నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజునాయక్, నల్లవెల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్య క్షుడు రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్టీపీఎఫ్ సదస్సును విజయవంతం చేయండి

ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్



సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్టీపీఎఫ్ నేతలు

మన్సూరాబాద్: సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ (ఎస్టీపీఎఫ్) రంగారెడ్డి జిల్లా సదస్సును శనివారం మన్సూరాబాద్ డివిజన్‌లోని కామినేని చౌరస్తా సమీపంలోని ఎస్కే ఫంక్షన్‌హాల్ నిర్వహిస్తు న్నామని, సదస్సును విజయవంతం చేయాలని ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్ కోరారు. ఎల్బీ నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సదస్సు కరపత్రాన్ని ఆయనతో పాటు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు చామకూర రాజు ముఖ్యఅతిథులుగా హాజరై గురువారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌గౌడ్ మాట్లా డుతూ, సామాజిక న్యాయం, సామాజిక ప్రజాస్వామ్యం ఉద్దేశంతో ఫ్రంట్ ఆవిర్భవించింద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రంట్‌ను విస్తరించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామని, దానిలో భాగం గానే సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యఅ తిథులుగా ఫ్రంట్ చైర్మన్ ప్రొఫెసర్ మురళీమనో హర్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి హాజరవుతారన్నారు. చామకూర రాజు మాట్లా డుతూ పోరాటాలు, ఉద్యమాలతో సాధించుకున్న రాష్ట్రంలో ఆత్మగౌరవంతో కూడిన సామాజిక తెలం గాణ నిర్మాణం జరగడం లేదన్నారు. కార్యక్రమం లో నాయకులు కేవీ గౌడ్, ఆకర్ష్, మేడిగ శ్రీధర్, ఎల్లాపుల శ్యామ్, ప్రశాంత్, మేడి నరేష్, శ్యాంసుం దర్‌గౌడ్, కుమార్, శ్రీకాంత్, వివిధ కుల, ప్రజా సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనాలంటూ రైతుల రాస్తారోకో



బోడకొండలో రోడ్డుపై బైఠాయించిన రైతులు

మంచాల: ధాన్యం కొనుగోలు చేయాలంటూ మండ లంలోని బోడకొండ గ్రామంలో గురువారం రైతులు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేరుకే గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందని ఆరోపించారు. నెల రోజులు కావస్తున్నా ధాన్యం సేకరించడం లేదని తెలిపారు. దీంతో వర్షాలకు ధాన్యం పాడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న మంచాల ఇన్‌చార్జి సీఐ లింగయ్య అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. సంబం ధిత అధికారులతో చర్చించి ధాన్యం కొనుగోలు చేసేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

15 నుంచి క్రీడాపోటీలు

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 15 నుంచి 17 వరకు చీఫ్ మినిస్టర్ కప్–2023 మండలస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు మాడ్గుల ఎంపీడీఓ రాఘవులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 రోజుల పాటు నిర్వహిం చే పోటీల్లో 15 సంవత్సరాల నుంచి 36 సంవత్స రాల లోపు యువతీయువకులు పాల్గొనవచ్చని ఆయన చెప్పారు. మండలస్థాయి క్రీడాపోటీల్లో వందమీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను యువతీ, యువకు లకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పోటీల్లో పాల్గొనాలనుకునే యువతీయు వకులు ఈనెల 15లోపు పేర్లు నమోదు చేయించు కోవాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రతిభ కన బర్చే వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

బడంగ్‌పేట్: పదవ తరగతి ఫలితాల్లో పదికి పది జీపీఏ సాధించిన బడంగ్‌పేటకు చెందిన లార్డ్స్ స్కూల్ విద్యార్థులను గురువారం యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పదికి పదితో పాటు ఇతర గ్రేడ్‌లలో నిలిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీలత, అను రాధ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తాచాటిన భాష్యం విద్యార్థులు..

మీర్‌పేట: 10వ తరగతి ఫలితాల్లో మీర్‌పేట భాష్యం స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్స్ శృతి, స్రవంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 మంది విద్యార్థులు 10/10, 14 మంది 9.8, అదే విధంగా 91 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరి చిన విద్యార్థులను జోనల్ ఇన్‌చార్జి అంక మ్మరావు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యా యులు అభినందించారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

కందుకూరు: వీఓఏల సమస్యలు పరిష్కరించ కపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుం దని సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజు, వీఓఏల సంఘం నాయకురాలు శారద హెచ్చ రించారు. సమస్యల పరిష్కారం కోరుతూ వీఓఏలు మండల పరిషత్ కార్యాలయం ఆవ రణలో చేపట్టిన సమ్మె గురువారానికి 26వ రోజుకు చేరింది. రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏలు రజినీ, శారద, మాధవి, రాధ, సం తోష, శశికళ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

'కేజీబీవీ' పనుల్లో వేగం పెంచండి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: 2023–24 విద్యాసంవత్సరం ప్రారం భం నాటికి పాఠశాల భవన నిర్మాణ పను లను పూర్తి చేయాలని భవన నిర్మాణ కాంట్రా క్టర్ శ్రీనివాస్‌కు జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నా యక్ సూచించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం స్థానిక ప్రజాప్రతినిధు లతో కలిసి ఆయన పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాం ట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ అనిత, ఎంపీటీసీ ప్రియా రమేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, ఉపస ర్పంచ్ శారద, వార్డు సభ్యులు లక్ష్మన్, భిక్ష పతి, రాంచంద్రయ్య, భూమయ్య ఉన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ ఉచిత శిక్షణ

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 18 నుంచి ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మహిళలకు కుట్టుమిషన్, ఎంబ్రాయి డరీపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద ర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మాడ్గుల మండల పరిధిలోని అన్ని గ్రామా లకు చెందిన మహిళలు ఉచిత శిక్షణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాఘ వేందర్‌రెడ్డి కోరారు.

గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తాం



సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న డబీల్‌గూడ బీఆర్‌ఎస్ నాయకులు

మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: డబీల్‌గూడ గ్రామాభివృద్ధికి తనవం తు కృషిచేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి అన్నారు. మండల పరిధిలోని డబిల్‌గూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం మంత్రిని ఆమె నివాసం లో కలిశారు. డబిల్‌గూడ–శంషాబాద్ రోడ్డు వరకు 800 మీటర్ల బీటీ నిర్మాణం చేయాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ రోడ్డు విస్తరణ, బీటీ రోడ్డుగా మార్చేందుకు రూ.15లక్షల నిధులు మంజూరు చేశామని.. నిధులు సరిపోక పోతే అదనంగా నిధులు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మహేశ్వరం–పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు వయా మన్సాన్‌పల్లి చౌరస్తా బీటీ రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా నిర్మాణం చేస్తామన్నారు. మహేశ్వరం–స్టేషన్ తిమ్మాపూర్ వయా అమీర్‌పేట్ బీటీరోడ్డును కూడా విస్తరిస్తామన్నారు. గ్రామీణ రోడ్ల అభివృ ద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు రవీందర్, ఇస్తారీ, జంగయ్య, రాములు, కరుణాకర్, భానుప్రకాష్ సత్తయ్య, బాలకృష్ణగౌడ్, మహేందర్, సంజీవ, ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్లా సాది

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చైర్మన్ అబ్దుల్లా సాది తెలిపారు. మున్సిపాలిటీ పరిధి పహాడీషరీఫ్ 14వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలిం చారు. మున్సిపాలిటీ పరిధిలోని జల్‌పల్లి, పహాడీ షరీఫ్, కొత్తపేట, షాహిన్‌నగర్ ప్రాంతాల్లో పెద్దఎ త్తున అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.10 కోట్లతో కొనసాగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి సబితారెడ్డి చొరవతో అభివృద్ధి పనులు చేప డుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నాయకులు దస్తగిర్, షరీఫ్, అష్రఫ్ తదిత రులు పాల్గొన్నారు.

హుడాకాలనీలో అధికారుల పర్యటన

హుడాకాంప్లెక్స్: పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం విత్ కాలనీ అసోసియేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీహెచ్‌ఎంసీ అధికారులు సరూర్‌నగర్ డివిజన్ పరిధి హుడాకాలనీలో పర్యటించారు. వర్షం పడినప్పుడు రోడ్ నం–10లో నీరు నిల్వ ఉం డటంతో ఇబ్బందులు పడుతున్నామని, సీసీరోడ్డు వేస్తే సమస్య పరిష్కారమవుతుందని, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, దెబ్బతిన్న అం తర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవా సులు అధికారుల దృష్టికి తెచ్చారు. త్వరలో సమ స్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ ప్రశాంతి, సతీష్, జలమండలి అధికారి శంకర్, బీఆర్‌ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు అరవింద్‌కుమార్, మల్లారెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, ఆదిత్య, చైతన్య, వీరేశం పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న అధికారులు

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం



ప్రయాణికులకు రాగి అంబలి అందిస్తున్న ఏఎస్‌ఐ సీతారాంరెడ్డి

ఏఎస్‌ఐ సీతారాంరెడ్డి

కడ్తాల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏఎస్‌ఐ సీతారాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 11 రోజులుగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్న కిషన్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న రాగి అంబలి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఎస్‌ఐ మాట్లాడుతూ.. ఎండాకాలంలో పేద ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి రాగి అంబలిని ఉచితంగా అందించడం అభినందనీ యమని నిర్వాహకులను అభినందించారు. రాగి అంబలి కేంద్రంతో నిరుపేదలకు, వృద్ధులకు ఎంత గానో ఉపయోగపడుతుందని ఎండలకు ఉపశమ నంగా, ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, క్లబ్ సభ్యులు మహేశ్, లక్ష్మయ్య,తరుణ్, జగదీశ్, రాంచందర్, ఆశోక్ ఉన్నారు.

మార్కెట్ యార్డు ఆదాయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో రూ.50 లక్షలతో నిర్మిం చనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాగర్ రోడ్డు నుంచి బృందావన్ కాలనీకి ఈ సీసీ రోడ్డు లింకు అవుతుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా దుకాణ సుముదాయాలను నిర్మించి మార్కెట్ యార్డుకు ఆదాయం సమకూ రేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవం తి, వైస్‌చైర్మన్ యాదగిరి, మార్కెట్ సెక్రటరీలు సం తోష్, శ్రీనివాస్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బురద తొలగింపునకు చర్యలు



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: వరదతో కాలనీలో పేరుకపోయిన బురదను వెంటనే తొలగించేందుకు చర్యలు చేపడు తున్నామని జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీ డర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సిం హారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో వరదనీటి బురదతో రాకపోకలకు ఇబ్బందిగా మారి, దుర్వాసన వస్తోందని కాలనీవా సులు ఫిర్యాదు చేయడంతో ఆయన గురువారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ, బురదను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న వరదకాలువ పనులను త్వరలోనే పూర్తి చేయించి సమస్యను శాశ్వతంగా పరిష్కరింపజేస్తామన్నారు. కార్య క్రమంలో కాలనీవాసులు పాండుగౌడ్, రావుల రమే ష, వేమన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, నర్రి వెంకన్న, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మధు సూదన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.